


లాజిన్
ఔషధతైలము
• నిరపాయకరమైనది...
• పేలు, ఈపి, చుండ్రును, పూర్తిగాపోగొట్టును...
* స్త్రీల పాలిట వరప్రసాదం.
• తయారుచేయువారు: శ్రీవిజయాశ్రమమ్, రేపల్లె (A.P)
అన్నిమందుల షాపులలోను దొరకును.



నవలాసాహిత్యంలో నూతనత్వంకోసం అన్వేషిస్తున్నారా!
చదవండి!



నిత్యజీవితంలో జరిగే యదార్థ సంఘటనలకు సరియైన రూపకల్పన
శ్రీమతి గోవిందరాజు సీతాదేవి రచనలు

| | | | |
|---|---|---|---|
| ఓ సుమిత్రకథ | ...5.00 | బ్రతుకుదెరువు | ...6.00 |
| అపర్ణ | ...7.00 | కొత్తబంధం | ...6.00 |
| ఇదిజీవితం | ...7.00 | ఒంటిస్తంభంమేడలో ఒకేఒక్కరగది | ...10.00 |
| రాజీ | ...5.00 | | |

ఇంకా
అమృతకలశంలో ఆరనిజ్వాల.. కోడూరిపద్మిని .. 8.00
డాక్టర్ మాధవి ... ఆర్.మాధవీలత .. 12.00
తిరగబడ్డ నవతరం ... అడవికొలను పార్వతి. 8.00
సామాన్యుడిస్వర్గం ... ఎస్.వివేకానంద ..7.00
పై పుస్తకములు పూర్తి సెట్టు ఆర్డరిచ్చిన వారికి,
10% కమీషన్! పోస్టేజీ ఉచితం!!
పూర్తి కేటలాగ్ కోసం నేడే వ్రాయండి!!!
వాహినీ పబ్లిషింగ్ హౌస్
గవర్నర్‌పేట · విజయవాడ-2 · ఫోన్: 73686


వేసవిసెలవులకు మావూరు రావాలంటేనే నాకు అంతగా యిష్టంవుండేదికాదు. అమ్మానాన్న కోసమయినా రావాలనిపించేదికాదు, వేసవి సెలవుల్లో తప్ప వచ్చేవాడినికాదు. అందుకుకారణం లేకపోలేదు బస్సుకి ఎనిమిది మైళ్ళ దూరంలో మాగ్రామం వుండటం. చాలాగా చదువుకున్నవాళ్ళు లేకపోవటం; కనీసం లైబ్రరీ అయినా లేనందున కాలక్షేపం వుండేది కాదు. ఉదయంలేచింది మొదలు రాత్రి పడుకోబోయే వరకూ ఎవరిపనుల్లో వాళ్ళు నిమగ్నులై తిరిగి రేపటిపొలం పనులవిషయం గురించి ఆలోచించి నిర్ణయించుకుని మరీ నిద్రపోయేవారు. వాళ్ళకి మరో ఆలోచనలకు గాని; బస్తీపోకడలుగాని తెలియని శ్రామిక జీవులు మా తమే! అలాగని మరీ నిరక్షరాస్యులు కాదు లేవాళ్ళు అంతకంటే కాదు తరహాయాంలో వీధిబడిలో అయిదవతరగతి వరకూ చదువుకుని వాళ్ళజమాఖర్చులు రాసుకునేవాళ్ళువున్నారు వ్యవసాయంతప్పితే మరోవాటిమీద ఆసక్తి లేదు. మరోమాటలో చెప్పాలంటే వాళ్ళకి ఏరాజకీయాలతోనూ పరిచయంలేదు వాటినిగురించి దెబ్బలాడుకుని కక్షలు పెంచుకుని తలలు బద్దలుకొట్టుకోవటం అంతకంటే లేదు. పంచాయతీ ప్రెసిడెంటు ఎన్నికనుంచి ఆగ్రామంలో ఏచిన్న కలహంవచ్చినా వాళ్ళల్లో వాళ్ళే పరిష్కరించుకుని ప్రశాంతిపొందుతారు.

అందుకు కారణం మావూరి మధ్యలోవున్న మేడ తాతగారిమంచితనం వల్లనే ప్రతిపనీ ప్రశాంతముగా జరిగిపోవటం అలవాటయిపోయింది గ్రామస్థులకు

మా గ్రామంలో వున్న అరవై కుటుంబాల యిళ్ళకి మకుటంవున్నరాజులాగా వూరిమధ్య పెద్దమేడ; మేడచుట్టూ చక్కటితోట; తోటని పరిరక్షించటానికి నౌకర్లు. మా గ్రామంలో వున్నది ఒక్కటే మేడకావటం వల్లఆయనకూడా కొంచెం వయస్సు మళ్ళినవాడుకనుక అందరంతాతగారు అనిపిలిచేవాళ్ళం మేడ తాతగారికి ఒక్కడేకొడుకు! మేనమామ చిన్నపుడే తీసుకెళ్ళి చదువు చెప్పించటంలో అలాఅలా చదువుల్లో ఒక్కోమెట్టు దాటుతూ కాలేజీ అంతస్థునుంచి యూనివర్సిటీ అంతస్థుకి ప్రాకిపోయాడని చెప్పుకోగావిన్నాను. ఎప్పుడవ్వా స్వగ్రామం వచ్చాడేమో గుర్తులేదునాకు.

నేనువీధిబడిలో చదువుకున్నప్పి సంవత్స




రాలూ వేసుకుంటుంటే బడికివెళ్ళేవాడిని. ఎందుకనో మేడముందుకురాగానే ఠక్కున నాకాళ్ళకి బంధంపడినట్లుగా ఆగిపోయేవాడి: మేడచుట్టూ వున్నతోటను గేటుయివతలే వుండి అలా చూస్తూ వుండేవాడిని. అలా చూస్తుంటే అలాంటి మేడ మానాన్నకి ఎందుకులేదో? వున్నట్టయితే నాక్కూడా పిల్లలను పిలుచుకువచ్చి ఆడుకునే వాడిని: కనీసం అంత లేకపోయినా కనీసం ఈ మేడ లాంటి మేడయినా వుండివుంటే ఎంత బాగుండేది?" అనిపించేది.

నేను కూడా బాగా చదువుకుని పెద్ద ఉద్యోగంచేసి డబ్బు బాగా సంపాదించుకుని యిలాంటి మేడ కట్టించుకుని చుట్టూ తోట వేసుకుని సాయంత్రప్పూటా తోటలోనే కుర్చీ వేసుకుని కూర్చుని వుండేవాడిని. యివన్నీ కావాలంటే నేను బాగా చదువుకుని ఉద్యోగం చెయ్యాలి!.. యిలాంటి ఆలోచనలతో గేటు ముందు గంటల తరబడి నిలబడి వుండే వాడిని.

"ఎవరది.. ?"

అని మేడ తాతగారు అక్కడికి వచ్చి నన్ను చూసి వేసే కేకకి ఉలిక్కిపడి భయపడి పోయి పరిగెత్తుకుని బడికి వెళ్ళేవాడిని. ఆలస్యంగా వచ్చానని మా మాస్టారు బెత్తంతో వీపు వాయించేవారు. ఎన్నిదెబ్బలు వేసినా ఏడ్చేవాడిని కాదు. ఆ మేడనూ తోటనూ రోజు కన్నా ఎక్కువసేపు చూడ గలిగానన్న తృప్తి కలిగేది

అలాంటి మేడ మా కెందుకని లేదన్న సమస్య నా మనసుని చితకబాదేసున్నది. ఆఖరికి వుండబట్టలేక మా అమ్మను అడిగేశాను.

"మేడ తాతగారికి వున్నంత మేడ మనకి లేదేమిటని ?..."

దానికి మా అమ్మ పెద్దగా నవ్వుకుంది. 'ఏమి'టంటూ నాన్న వచ్చారు.

"మీ కొడుక్కి పెద్ద సందేహమే వచ్చిందండి ? వెంకటామయ్యగారికి వున్న మేడ మనకి ఎందుకు లేదంటున్నాడు ?" అంది అమ్మ

"ఇదా సంగతి ?" అంటూ నాన్న నన్ను దగ్గరకు తీసుకుని వడిలో కూర్చోబెట్టుకున్నారు.

"వెంకట్రామయ్యగారు రెండు వేల ఎకరాల భూస్వామికి దత్తత కొచ్చారు ఆయన పెంపకానికి వచ్చేసరికి పెంకుటిల్లు అంటే మండువాలోగిలి వుండేది. ఆస్తికి తగిన లోగిలి కావాలని; ఆ సంవత్సరం పంట మీద వచ్చే ఆయివేజా చాలక మరొకళ్ళని అడగటం నామోషీ అని మరో నాలుగువందల ఎకరాలు భూమి అమ్మేసి కట్టించారు. ఆ రోజుల్లో నాలుగు గజాల లోతునుంచి గజన్నర వెడల్పు పునాది మీద బందరు నుంచి నిపుణులయిన యింజనీయర్ల చేత నాలుగు లక్షల లెక్క ప్రకారం పాలరాతి గచ్చుతో నూటముప్పయి సంవత్సరాల క్రితం కట్టించినా యిప్పటికీ పెచ్చు పెదరకుండా; ఒక్క దూలం పుచ్చ కుండా గోడ సున్నాలు రాలిపోకుండా కట్టిన నాడు ఎలావున్నదో యిప్పటికీ అలాగే వున్నది. మా తాతనాటి నుంచీ ఆ మేడ చరిత్ర అలా అందరికీ తెలుస్తూనే వుంది. అన్ని సంవత్సరాలు అయినా ఆ మేడ యిప్పటికీ జీవకళ ఉట్టిపడుతోంది అలాంటి మేడలు వాళ్ళు కట్టుకోవాలిగాని మనలాంటి వాళ్ళ కెలా వస్తాయి ?" అన్నారు నాన్న.

"నేను బాగాచదివి ఉద్యోగంచేసి యిలాంటి మేడే కడతా నాన్నా!" అన్నాను ఆవేశంగా:

"యిప్పటి ఉద్యోగాల జీతాలు కడుపు నిండాతినేందుకేచాలటంలేదు యింకామేడలు మిద్దెలు కట్టటానికి ఎక్కడనుంచి వస్తాయిరా?"

"నువ్వు చూద్దువుగానిగా నాన్నా!."

"పిచ్చివ్యాపి!"

అంటూ నవ్వుకుని నాన్నబైటికి వెళ్ళి పోయారు. ఆమేడ నాలుగువందలఎకరాల

భూమి అమ్మి కట్టించారన్న మాట నాకింకా ఆశ్చర్యం కలిగించింది. లోపల అంతబాగున్న దన్నమాట. లోపలికి వెళ్ళి చూడాలన్నకోరిక ఎక్కువయి రోజూ అమ్మ దగ్గర పేచీ

వేడ

పెట్టటం మొదలు పెట్టాను. ఎంతతొందరగా వెళ్ళిచూస్తానా? అన్న ఆతురత ఎక్కువయి

పోయింది. వాపోరుపడలేక నాన్నగారికి చెప్పి వప్పించి నన్ను మేడలోకి తీసుకెళ్ళే ఏర్పాటు చేసింది అమ్మ.

నన్నూ నాన్నని చూస్తూనే మేడ వెంక

ఇదుగో దివ్య ఔషధము - తాతయ్య నడుంనొప్పికి,
బామ్మ ఒళ్లు నొప్పులకు,
తల్లి తలనొప్పికి,
తండ్రి జలుబుకి
ఇంకా కొడుకు బెణుకుకి




AM-1254

అమృతాంజన్

నొప్పులకు, జలుబులకు, బెణుకులకు, ఉపశమనం కలిగించే అమృతాంజన్‌ను బాధగా ఉన్నచోట కొద్దిగా రాసి రుద్దండి. దానిలో చేరి ఉన్న పది శ్రేష్ఠమైన ఔషధాలు నిమిషాలమీద గుణం కలిగిస్తుందని మీరు తెలుసుకొంటారు. అదాచేసే పెద్ద సీసాలలోను, చిన్న సీసాలలోను, తక్కువ వెలకు ఇమిడికగా చిన్న డబ్బాలలోను లభిస్తుంది.

అమృతాంజన్ 80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము. అమృతాంజన్ లిమిటెడ్

టామయ్య తాతగారు నవ్వుతూ లోపలికి తీసుకెళ్ళి కుర్చీలలో కూర్చోబెట్టారు. అవి కుర్చీలల్లే లేవు. బాగా వెడల్పుగా కూర్చుంటే మెత్తగా క్రిందకి వెళ్ళిపోయినట్లున్నవి మేము వచ్చిన కారణం తెలుసుకుని పెద్దగా నవ్వారు నౌకరునిపిలిచి నాకు మేడ చూపించమని చెప్పినాన్నామేడతాత కబుర్లలోకిదిగారు నేను ఒక్కో గది చూస్తున్నాను గోడలకి ఎన్నో బొమ్మలు. నడుస్తుంటే కాళ్ళ క్రింద మెత్తంగా వుంటే ఏమిటోనని వంగుని పట్టుకుని చూసుంటే:

"తివాసీ అంటారు" అన్నాడు నౌకరు.

అలాంటి రంగురంగుల తివాసీలు ప్రతి గదికీ వున్నాయి. కూర్చుంటే క్రిందకి మెత్తగా జారిపోయే కుర్చీలాంటి కుర్చీలు ప్రతిగదికి వున్నాయి. లైటు సరేసరి! కుచ్చు అద్దాలలో నగిషీతో చూడ చక్కగా వున్నాయి. అవిగాలికి కదులుతుంటే కళ్ళకి మిరుమిట్లు గొల్పుతున్నాయి గోడమీద చెయ్యేసిరాసి చూశాను నున్నగ చల్లగా జారిపోతున్నట్లున్నవి నాలుగు గంటలు చూసినా తనివి తీర లేదామేడ చూసివచ్చిన తరువాత ప్రతిరోజు రాత్రికలలో మేడకనిపించటం: నేనందులో తిరుగుతూ మధ్యమధ్యలో ఆ కుర్చీలలో కూర్చునట్టు కలలు వచ్చేవి. ఎలాగయినా నేను బాగ సంపాదించి మేడ కట్టించుకోవాలన్న కోరిక రోజురోజుకీ ఎక్కువయిపోయింది. ఎనిమిది మైళ్ళు నడిచి వెళ్ళి చదువుకుని తిరిగి ఎనిమిది మైళ్ళు నడిచివచ్చే వాడిని యింటికి. అలసట అనిపించేదికాదు. ఒక్క సంవత్సరమయినా తప్పకుండా స్కూలు ఫైనల్ ముగించాను

నాపట్టుదల కాలేజీచదువువరకూ వెళ్ళింది ఎలాగయినా నేనుచదివి ఉద్యోగం చేసి బాగ సంపాదించాలి. యిదే నా పట్టుదల.

'నాశక్తికి మించిన ఎత్తు! అంతఎత్తు నేను ఎత్తలేను! వ్యవసాయాలు పేరుకే గాని ఖర్చులకే చాలటంలేదని!,'

నాన్నగోడవవేశారు. అయినా నాపట్టుదల విడువలేదు. నాన్న అంగీకరించటం; నేను ఇంటర్‌లో జాయినయి ఎంతో శ్రద్ధగా చదవసాగాను. అలా అలా బి ఏ ఫైనల్‌లోకి వచ్చాను వేసవి సెలవలకి వచ్చేవాడిని. వచ్చిముందుగా మేడని చూసుకోనిదే యింటిలోకి అడుగు పెట్టేవాడినికాదు. యింకొక్క సంవత్సరం; నుకుంటూ యం ఏ లోకి అడుగు పెట్టాను ఒక్కొసంవత్సరం! గడిచిపోతుంటే ఎంతో ఉత్సాహంగా వుండేది. సాయంత్రాలు మాత్రం విధిగా వెళ్ళి మేడను చూసేవాడిని గుర్తుపట్టి తాతగారు పిలిసే లోపలికి వెళ్ళేవాడిని ఆ అవకాశాన్ని పురస్కరించుకుని మరోసారి మేడను తనివితీరా చూసేఅవకాశం లభిగేది.

ఆ సంవత్సరం వేసవిసెలవలకి యింటికి వచ్చాను. ఎప్పటిలాగా ఆసాయంత్రం కూడా చూసేందుకు వెళ్ళాను. పదిమంది పెద్దమనుషులు మేడచుట్టూ వున్నస్థలాన్ని కొలతలు వేయించి కాగితంమీద రాసుకుంటున్నారు ఏమిటో అర్ధం కాకయింటికి వచ్చినాన్నని అడిగాను.

## రష్యాలో "ఇండియా"

సోవియట్ యూనియన్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఇండియా' అనే పేర రష్యన్ భాషలో ప్రచురించే పత్రిక సోవియట్ విశ్వవిద్యాలయంలో అంతరిక్ష పదార్ధ విజ్ఞాన శాస్త్రవేత్త అయిన నికితా శకోయరోవ్ చెప్పారు.

ఈ పత్రిక నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రధమ బహుమతిని గెలుచుకొని ఆయన రెండువారాల భారత పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బొంబాయిలో వున్నారు. "ఈ పత్రిక వెలువడిన వెంటనే కొనకపోతే తర్వాత మాకు దొరకదు" అని చెప్పారు.

"ఆమేడను అమ్మకానికి పెట్టారు.!" అమ్మకానికనేసరికి ఆశ్చర్యపోయాను.

"ఎందుకని?." అర్ధంకాకఅడిగాను.

"ఏం చేస్తారురా? ఆర్ధిక యిబ్బందులు: యిగుసంవత్సరాలనుంచీ మేడను చూసుకుని కొలతలు వేసుకుంటూనే వున్నారు గాని కొనటానికి ఎవరూ ముందుకు రావటంలేదు

రెండులక్షలు విలువ చేసేదాన్ని లక్షన్నరకి యిస్తామన్నా కొనే వాళ్ళులేరు!."

'యిప్పుడంత అవసరం ఏమొచ్చిందసలు ?'

"వెంకటామయ్యగారి కొడుకు మేనమామదగ్గరేవుండి చదువుకున్నాడుకదా?. చదువు పూరి యినతరువాత చాలా వ్యాపారాలు చేసి నష్టపోయాడు. ఏ ఒక్క వ్యాపారంకలిసిరావటంలేదు. మరొకటి చెయ్యాలంటే డబ్బుకావాలి డబ్బుకావాలంటే ఈ మేడ అమ్మటంకంటే గత్యంతరం లేదుగ ?"

"పోనీ మనం కొనుక్కుందామా??.

అప్రయత్నంగా అనేశాను.

"లక్షలతో పని! అంతడబ్బు మనకెక్కడిదిరా? వున్న పదిఎకరాలు అమ్మినా యాభైవేలురావు!."

నా ఆలోచనలన్నీ ఆ మేడచుట్టూ తిరుగుతున్నవి. అంత చక్కటి మేడ ఎవరు కొనుక్కుంటారో వాళ్ళు అదృష్టవంతులు! మరో రెండేళ్ళవరకూ మేడను అమ్మకుండా వుంటే నేను ఐ. ఏ. యస్ ఆఫీసర్నయి ఆ మేడను కొనుక్కోగలిగి వుండేవాడిని. కాని !... డబ్బు అవసరం వున్న వాళ్ళు రెండేళ్ళ వరకూ ఆగుతారా ? ... మేడను అమ్మేస్తున్నారంటేనే నా మనసు చివుక్కుమంది.

ఫైనల్ పరీక్షలు రాసి వేసవిలో తిరిగి మా గ్రామం వచ్చాను. లేటవటంవల్ల రాత్రి అమావాస్య చీకటి! దారి కూడా సరిగా కనిపించలేదు. మేడవంక ఆ చీకటిలోనే చూశానుగాని అస్పష్టంగా కనిపించింది. వేసవి సెలవులన్ని రోజులూ ఎలా గూ వుంటాను రోజూ చూడవచు ననుకున్నాను.

ప్రయాణం వల్లగాని; పరీక్షలని శ్రద్ధగా చదవటంవల్ల గాని; చల్లగాలికి గాని ఆరుబైట మంచంమీద పడుకోగానే యిట్టే నిద్ర పట్టేసింది.

"ఠంగు: ఠంగ్; ఠంగ్ మంటున్న శబ్దం గాఢనిద్రలో నుంచి మెలుకువ తెప్పించింది. అది పలుగు శబ్దం ఎంత బలంగా పలుగుని విసిరినా క్రిందనుంచి అంతకంటే బలమయిన రాయి ఎదురుశబ్దం యిస్తున్నది. ఎక్కడ? ఏమిటి ? అనిపించిందిగాని అడగాలన్న ఆసక్తి లేకపోయింది. తెలతెలవారుతోంది. రైతులు పొలంపనుల్లోకి వెళ్తున్నారు. బద్ధకంగా అటు యిటు దొర్లుతున్న నాకు ఒక పలుగు శబ్దం కాదు; నాలుగు పలుగు శబ్దాల ఠంగ్ ఠంగ్ మంటున్నాయి. ఆ మోతను నా చెవులు విని భరించలేక విసుగ్గా లేచి మంచంమీద కూర్చున్నాను

ఎక్కడనుంచి ? ఎందుకు ? ఏమిటన్నది పప్పగానే మిగిలిపోకుండా అమ్మ నా ఆశ్చర్యాన్ని పసిగట్టింది

"వెంకటామయ్యగారి కొడుకు రామకోటి ఈ మధ్యనే బస్తీ నుంచి వచ్చి మేడలో కాపురం పెట్టాడు భార్యాపిల్లలతో; వాస్తు

డా॥ పి.వి.కె. రావ్. B.A., సెక్స్ స్పెషలిస్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య
స్త్రప్రయోగాగం నరముల బల
హీనత, అంగము చిన్నదగుట
శీఘ్రస్ఖలనము శుక్లనష్టము,
సుఖరోగములకు, మానసిక
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోసు ద్వారాకూడా చికిత్సగలదు.

## రాపూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

## ఫ్రెంచి భాష

పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనండి. వివరములకు అడ్మిషన్ ఫారము కు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.

**Principal,**
**IMPERIAL INSTITUTES(A.P.W.)**
**Doriwalan, DELHI-110005.**

## WHEN NATURE FAILS

H New Super eight మరింతఎత్తు, పొడుగు కాగలరు (2మండి 8అం. వరకు పూచీ)
మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people** I Phail (20 T. A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails(60Tabs) Rs. 15/- money order by advance.

**SCIENCE HAS SOLVED THE PROBLEMS**

STOP GREY HAIR చిన్నవారుగా అగుపించండి. మీరు చిన్నవారైనట్లే మీకు అనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్ల జుట్టును శాశ్వతంగా నల్లనుంచి నల్లబడేట్లు చేస్తుంది. వెల బుడ్డి 1కి 8/. only. by M.O.Advance. 3 బుడ్లు Rs. 12/. by Moneyorder Advance. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.
(N. B.) V.P.P. Suspended.

**M/S. VICTORIA COMMERCIAL COY.**
**A.M.W. (3-77) Flat Door No. 3883X,**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**

# మేడ

ప్రకారం ఈ రకంగా మేడ వుంటే తానెన్ని పనులు చేసినా కలిసిరాదని పెద్ద జ్యోతిష్కుడు చెప్పాడట. ఆ జ్యోతిష్కుడు చెప్పిన ప్రకారం మేడలోని కొన్ని గదులు తీసేసి మరోవైపుకి కట్టితే వాస్తు బాగుండి చేపట్టిన ప్రతిపని జయం అవుతుందని తండ్రి ఎంత చెప్పినా వినకుండా జ్యోతిష్యం అంటే వున్న పిచ్చి నమ్మకంకొద్దీ పడగొట్టించి వేస్తున్నాడు అరునెలల నుంచీ పడగొట్టించే ప్రయత్నం చేస్తున్నా ఒక్క గది పని పూర్తి కాలేదు. ఆ నాడు ఎంత వాస్తు ప్రకారం కట్టించారు?? పలుగు దెబ్బలకు ఎదురు తిరుగుతున్నాయి గోడలు !" అంది అమ్మ.

"తన వ్యాపారంలో నష్టపోవటానికి ఈ మేడకి సంబంధం ఏమిటమ్మా?" అనడిగాను ఆశ్చర్యంగా.

"మనిషికోపిచ్చి ! అంత చదువుకున్న వాడు కూడా సాటి మనిషి చెయ్యి చూసి చెప్పే మాటలు నమ్మటంలో ఎంతదౌర్భాగ్యం వున్నదో -లోచించుకో? తన జీవితాంతంలోగా అలాంటి గోడ ఒక్క గజం కూడా కట్టించ లేడు .."

పాలేరు ఆవును లోపలకు రావటంతో అమ్మ చావిట్లోకి వెళ్ళిపోయింది. నా నవనాడులూ క్రుంగిపోయాయి. ఎవరో నా స్వంత సొమ్మును, ఆస్తిని ధ్వంసం చేస్తున్నంతగా బాధపడ సాగాను. ఆ మేడను చూసిన తరువాత నాకో రకమయిన తృప్తి గౌరవం కలిగాయి. యింకొక్క క్షణం వుండ లేక తొందరగా మేడ దగ్గరకు పరిగెత్తాను.

యాభై మంది కూలీలు పలుగు పారలతో పని చేస్తున్నారు. మేడలో కొంతమేర పడగొట్టే ప్రయత్నంలో సగంవరకే గోడలు పడగొట్టబడి వున్నాయి. కూలీలు తట్టలతో రాళ్లను ఎత్తి తోటలో ఒకప్రక్క పోస్తున్నారు. తోటలో సగభాగం తొక్కిడి కి కూలీలు తిరుగుతుంటే నలిగి వాడిపోయాయి తోటని పెంచే మాలిని కూడా కనిపించలేదు.

ఎన్ని సంవత్సరాల క్రితమో కట్టించిన ఆ మేడ స్వరూపమే మార్చివేస్తున్న అతనిమీద పట్టరాని కోపం వచ్చింది. ఎంతో అందమైన విలువయిన మేడగా నాలో మంచి భావాలకు తావు యిచ్చి నన్నింతవాడిని చేసిన ఆ మేడ యిప్పుడు స్మశానంగా తయారవుతుంటే దుఃఖం ఆగలేదు, ఠంగ్. ఠంగ్, మంటున్న ఆ పలుగు దెబ్బలు ఆ మేడ గోడలకు కాదు, నాకేనన్నంత బాధ కలుగుతోంది వింటుంటే!

అలా రెండు వారాలు వినేసరికి నిజంగానే పిచ్చెత్తి పోయింది. యింక వుండలేక పట్నం ప్రయాణం అయ్యాను. ఎప్పుడూ ఉత్సాహంగా తిరిగి పట్నం వెళ్ళేవాడిని. అలాంటిది ఈ-సారి వెళ్తుంటే అంతులేని బాధ, చెప్పలేని అసంతృప్తి నిండాయి నేను బాగా చదువుకుని సంపాదించి వెంకటామయ్య తాతగారి మేడ లాంటి మేడ కట్టించుకోవాలన్న కోరిక తీర్చుకొనుటకే కష్టపడి చదివాను. మేడ పడగొట్టించి

## ఊయలలూగే జ్వాలలు

యీ రోడ్లు ఎక్కడికి ?
కుంగిన హృదయాలలో ండి
పొంగే ఉదయాలకి —
పిడికిళ్ళ గుండెలలో మండే యీ ఆవేశపు
ఆవిరులు
ఏమిటివి... ఏమిటివి...
మూగ కుత్తుకల లోయల్లోనుండి కత్తులై,
అగ్ని కణాలై
విరజిమ్మి .. పొర పొరలోనుండి పొంగి పొంగి
రాత్రినుండి, చీకటి చరిత్రనుండి
అస్తమయంలేని అరుణ ప్రభాతంకోసం
ఆవేశపు ఆవిరులివి ... యీ దేశపు పరులివి
పరుగెత్తే యీ మనుషులు
ఉరుకెత్తే నడకలు
గొంతెత్తే పసిపాపలు
తళ తళ మెరిసే బాకులు
నిశ్శబ్దపు ము దనుండి
ప్రళయనాద సము దంలోకి
యీ పరుగులు, యీ ఉరుకులు
యీ ఊయలలూగే జ్వాలలు
యివి మనిషి ఎత్తిన కాగడాలు,
యివి మనసు ఎగరేసిన జండాలు.

— రామా . . . మూర్తి

వేస్తుంటే నాలో ఉత్సాహం చచ్చిపోయింది. అక్కడ్నించి రోడ్డు వరకూ నడిచివెళ్ళి బస్సెక్కాను. యిదివరకు బస్సు ఎక్కితే బస్సులో ఆడవారు ఎంతమంది? మగవారు ఎంతమంది? అని ఆసక్తిగా చూసి మనసులోనే లెక్కించుకునే వాడిని. అలాంటిది సగం చచ్చినవాడిలా బస్సు ఎక్కి సీటుకి చేర్లబడి బాధగా కళ్ళు మూసుకున్నాను.

"ఈ దెబ్బతో వెంకట్రామయ్యగారి పొగరు అణిగిపోతుంది!" అన్న మాటలు నా వెనుక సీటువైపు నుంచి వినిపించగానే ఉలిక్కిపడి కళ్ళు విప్పాను. నాకు తెలిసినంత వరకూ మేడ తాతగార్కి పొగరనేది లేదు. చాలా మంచివాడని, అందరి తలలో నాలుక లాగా వుంటాడని నాకు ఊహ తెలిసినప్పటి నుంచీ వింటున్నాను. అలాంటిది పిచ్చిలా అంటుంటే కోపం వచ్చింది.

"రెండులక్షలకు తక్కువకిమేడను అమ్మ డంటాడా? తనమేడలాంటి అందమయిన మేడ యింకెవ్వరికీలేదని విర్రవీగుతాడా? రెండు లక్షలకుకాదు; యింకాస్త పడగొట్టించితే రెండువేలకన్నా కొనేవాడు వుండడు!" విజయ గర్వంగా అంటున్నాడు మరొకతను.

కోపంతో వెనుతిరిగి చూశాను. ఒకతను పట్టుపంచె సిల్కులాల్చీ వేసుకుని నామాలు పెట్టుకుని వున్నాడు. మరొకతను సేట్‌లాగా వున్నాడు. చేతిలో బ్రీఫ్‌కేసు. కుర్తా వేసు కున్నాడు.

"లేకపోతేఏమిటి? చింతచచ్చినా పులుపు చావదన్నట్లు రెండులక్షలకు తగ్గనంటాడా? జ్యోతిష్యంచెప్పిచ్చున్న కొడుక్కు నాలుగు మాటలు ఎక్కించేసరికి మనపనికాస్తా పూర్తయిపోయింది. యింకెవ్వరూ కొనేందుకు ముందుకురారు. పడగొట్టినదాన్ని తిరిగి కట్టించగలిగే స్తోమతు వుండదు. అప్పుడా మేడను మనమేయిరవైవేలకో; ముప్పైవేలకో కొనుక్కుని పడగొట్టిన గోడలను చిటికలో యథాప్రకారంగా కట్టించివేస్తాము!"

"మన్నివ్వాను వేసుకోవటం: అదినెరవేరక పోవటం అంటూ ఏదీ లేనేలేదు. కాబట్టి వాస్తు ప్రకారం కట్టించుకునే స్తోమతు ఆరామకోటికిలేదు కాబట్టి ఆమేడనీకేథాయం' అని పెద్దగానవ్వాడు. నాలో రక్తం సలసల కాగిపోతున్నది. మేడ వాస్తు ప్రకారం పనికి రాదని జ్యోతిష్యం చెప్పించి రామకోటికి మారిపోసి ఆ మేడను పనికిరాకుండా పడగొట్టించేది యిందుకన్నమాట?..ఛీ!.. మనుష్యుల్లో యింతదుర్మార్గులు: రాక్షసులు వుంటారని యిప్పుడేతెలిసింది. మేడ చెప్పిన జ్యోతిష్యం పచ్చి అబద్ధమని వెళ్ళి నా రామకోటికి చెప్పాలనిపించింది. కన్నతండ్రి మాటనే వినని రామకోటి నామాట వింటా డన్న నమ్మకం ఏమిటి?..

ఎందుకనో మనసు విరిగిపోయింది. మనుషులమీద: చేయబోయే ఉద్యోగం మీద విరక్తి కలిగింది. యింకాలేంగ్ లేంగ్ మంటున్న పురుగు వెళ్ళు నాచెవుల్లో ప్రతిధ్వనించ సాగాయి. హాస్టల్లో దిగకుండా నేరుగా ఆశ్రమంలోకి వెళ్ళాను. మనసుకు ప్రశాంతత కోసం........


# ఆంధ్రపత్రిక

ఆంధ్రుల అభిమాన పత్రిక ఆంధ్రపత్రిక మన రాజధాని హైదరాబాద్‌నుంచి విజయవాడనుంచి కూడా ఇటీవల ఎన్నో కొత్తశీర్షికలతో వెలువడుతున్నది.

ఇందులో

## ఆదివారం అనుబంధం

ప్రత్యేక సైజులో ప్రత్యేక ఆఫ్‌సెట్ ముద్రణలో మహిళలకు, యువతరానికి కూడా అధిక ప్రాతినిధ్య ప్రాధాన్యతలను యిస్తూ పాఠకులను అలరిస్తున్నది.

## మా వూరి సమస్య

## విద్యా రంగం

శీర్షికలలో మీరు పాల్గొన్నప్పుడు మీరు మీ అభిప్రాయాలకు, సామాజిక సమస్యలకు కూడా వేదికను పొందడమే గాక "బహుమతు"లను కూడా పొందగలరు...

**నేడే ఆంధ్రపత్రిక కొనండి...**

లేదా

నేరుగా మేనేజరు హైదరాబాద్‌కు కాని, మేనేజరు విజయవాడకు కాని వ్రాసి చందాదారునిగా చేరండి. లేదా మీ ఊరి ఏజంటుద్వారా తెప్పించుకోండి.

**చందా వివరాలు**

విడి ప్రతి ... 0-30 ...

ఆదివారంకూడా వెల అంతే

| | పోస్టు ఏజంటుద్వారా — | పోస్టుద్వారా |
|---|---|---|
| | రూ. పై. | రూ. పై. |
| ఒక నెల | 9 00 ... | 9-60 |
| మూడు నెలలు | 27·00 ... | 28 80 |
| ఆరు నెలలు | 54 00 ... | 57 60 |
| ఒక సంవత్సరం | 108-00 ... | 115-20 |